క్లుప్తంగా

విద్యుత్ తీగలకు మరమ్మతులు



సాక్షి ఎఫెక్ట్..

బీబీపేట : మండల కేంద్రంలోని ఎస్ఎస్-13, 14 వ్యవసాయ విద్యుత్ స్తంభాలకు వైర్లు తెగి పడగా ఆదివారం 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు తీగలకు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. దీంతో రైతులు హర్షంవ్యక్తం చేశారు.

ఉత్తమ జేఎల్ఎంగా రాజమల్లు



బీబీపేట : తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసిన బీబీపేట్ మండల కేంద్రానికి చెందిన జూనియర్ లైన్‌మన్ రాజమల్లుకు డివిజనల్ ఇంజినీర్ సాలియా నాయక్ ఉత్తమ అవార్డ్‌తో సన్మానించారు.

యువకుల శ్రమదానం



లింగంపేట(ఎల్లారెడ్డి) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువకులు శ్రమదానం చేసి చెత్తను తొలగించారు. లింగంపేట మండల కేంద్రంలోని ప్రధాన వీధులు, రోడ్ల ప్రక్కన పేరుకుపోయిన చెత్తా చెదారంను తొలగించారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, వంశీ, దిలీప్, బాల్‌రాజు, శ్రీనివాస్, రంజిత్ తదితరులున్నారు.

జాతీయ జెండాకు అవమానం



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల యువజన సంగం అధ్యక్షులు భాను ప్రకాష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. పక్కనే కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. కాని బీఆర్ఎస్ నాయకులు జాతీయ జెండా కంటే ఎత్తుగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారని పలువురు పేర్కొన్నారు.

కురుమ యువజన సంఘం నూతన కార్యవర్గం



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి కురుమ యువజన సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొడ్లె నరేష్, కోశాధికారిగా చిందం మల్లేష్‌లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా చెట్కూరి గంగారాజ్యం, మర్కంటి స్వామి, నాగల్ల రాజయ్య తదితరులు ఎన్నికయ్యారు.

మాలోత్ నవీన్‌కు ఎన్టీఆర్ విశిష్ట పురస్కారం



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డికి చెందిన సనాతన సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు, గాయకుడు మాలోత్ నవీన్‌కుమార్‌కు హైదరాబాద్‌కు చెందిన ఆర్‌కే కళా సాంస్కృతిక సంస్థ ఎన్‌టి రామారావు శత జయంతి సందర్భంగా విశిష్ట పురస్కారం ప్రదానం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన పది మంది ప్రముఖులకు నటుడు ఎన్టీఆర్ విశిష్ట పురస్కారం అందజేశారు.

గాంధారిలో భారీవర్షం

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో ఆదివారం గాలి దుమారంతో కూడిన వర్షం కురిసింది. గాలి దుమారంతో పలు చెట్లు విరిగిపోయాయి. రేకుల షెడ్లులు, పశువుల పాకలు గాలికి ఎగిరిపోయాయి. ఆస్తినష్టంపై వివరాలు తెలియరాలేదు.



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

తాడ్వాయిలో ఎంపీడీవో కార్యాలయం వద్ద..



భిక్కనూరులో..

బీబీపేట ప్రాథమిక సహకార కేంద్రం వద్ద..

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

జిల్లావ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధుశర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు ఘననివాళులు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



బీబీపేటలో బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు



పెద్దకొడప్‌గల్ పోలీస్ స్టేషన్‌లో..



ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో..



కామారెడ్డి క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పాటిల్



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సింధుశర్మ..



తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో..

ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో..



ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో..

గాంధారిలో..



లింగంపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట..



కొయ్యగుట్టలోని అమరవీరుల స్థూపం వద్ద..



బాన్సువాడ కోర్టు ప్రాంగణంలో జడ్జి భార్గవి..



గాంధారిలో..

లింగంపేట ఎమ్మార్సీ కార్యాలయం వద్ద..



బాన్సువాడ పట్టణంలో ఆర్డీవో రమేశ్ రాథోడ్..



ధర్మారం జీపీ కార్యాలయం వద్ద..



పిట్లం అంగన్‌వాడీ సెంటర్ వద్ద..



ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న నాయకులు



బిచ్కుందలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద..



మాచారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో..



మద్నూర్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



నాగిరెడ్డిపేట ఎంపీడీవో కార్యాలయంలో..

దోమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద..



నిజాంసాగర్‌లో తహసీల్దార్ భిక్షపతి ఆధ్వర్యంలో..

తాడ్వాయి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద..



రామారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో..

కామారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో..

గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు



ఎల్లారెడ్డిలోని దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎస్సై

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : కిరాణా షాప్, పాన్ షాప్‌లలో గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కోనారెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులపై ముకుమ్మడిగా దాడులు నిర్వహించారు. వారి వద్ద ఎలాంటి గుట్కాలు లభ్యం కాలేదు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అంజి,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : పట్టణంలోని పలు కిరాణా దుకాణాలలో ఎస్సై మహేశ్ ఆదివారం తనిఖీలు చేశారు. దుకాణాల్లో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను అమ్ముతున్నారన్న సమాచారం మేరకు పట్టణంలోని కిరాణా దుకాణాలను ఎస్సై పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. గుట్కాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై అన్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో పలు కిరాణా దుకాణాల్లో ఆదివారం సోదాలు చేసి గుట్కాలు, పాన్‌మసాల విక్రయిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మహదేవ్ కిరాణం, నారాయణ కిరాణం, లక్ష్మి కిరాణ దుకాణాల్లో దాచి ఉంచిన గుట్కాలు, పాన్‌మసాల ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆధ్యాత్మికం

గ్రామ దేవతకు బోనాలు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మెంగారం, బాణాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటికో బోనం తీసుకొని డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో ప్రధాన వీధుల్లో ఊరేగించారు.

ఘనంగా ఉత్సవాలు..

రాజంపేట: మండల కేంద్రంలోని న్యూ బీసీ కాలనీలో మైసమ్మ మరియు ఎల్లమ్మ పండుగ ఉత్సవాలు నిర్వహించారు. కాలనీలోని పెద్దలంతా కలిసి వైభవంగా అమ్మవార్లకు తీర్థప్రసాదాలు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కుంటోళ్ల యాదయ్య, సుతారి లక్ష్మి, తోట సిద్ధిరాములు. బోయిన్ రమేష్, సుధాకర్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో భజనలు

కామారెడ్డి అర్బన్ : అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) కామారెడ్డి సెంటర్‌లో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భగవద్గీత సత్సంగం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సత్సంగం



లో భాగంగా హరేకృష్ణ భక్తులు భజనలు, నృత్యాలు చేస్తు తన్మయం చెందారు. శ్రీనివాస్ ప్రభు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఆదివారం నిర్వహించే కార్యక్రమానికి పిల్లలతో హాజరై, వారికి భగవద్గీత గొప్ప తనం తెలియజేయాలని శ్రీనివాస్‌ప్రభు కోరారు.

కోటి మట్టి లింగాల తయారీలో మహిళలు



కామారెడ్డి అర్బన్ : కాశీలోని సాంబశివ ట్రస్ట్ నిర్వహించే కోటి మట్టిలింగాల విశేష పూజ కార్యక్రమానికి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మహిళ భక్తులు రెండు లక్షల లింగాలు తయారు చేస్తున్నారని ఇన్‌చార్జి పబ్బ జగన్నాథం తెలిపారు. పట్టణంలోని గంజ్ రామాలయం, వివేకానంద కాలనీలోని సీతారామచంద్రస్వామి ఆలయం, పాత సాయిబాబా దేవాలయాల్లో శివనామ జపం చేస్తు సంచాలతో మట్టి లింగాల తయారీ నిర్వహిస్తున్నట్లు పబ్బ జగన్నాథం వివరించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం నిజామాబాద్ జిల్లాకు చెందిన సిరిగాద శ్రీనివాస్, రాణి దంపతులు ఆదివారం రూ. 21 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది దాతలకు స్వామి వారి చిత్ర పటాన్ని బహూకరించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కమలాకర్ రెడ్డి,ఈవో శ్రీధర్ రావు,సిబ్బంది సంతోష్ ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కొర్పోల్ గ్రామానికి చెందిన ఉత్తమ ప్రతిభ చూపిన 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన కర్రోళ్ల చిత్రలేఖ 9.2, పర్శం రాకేష్ 9.2 జీపీఏ సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రేరణ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ సారిక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అదనపు బస్సులు కేటాయించాలి



బాన్సువాడ రూరల్: ఆర్టీసీ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు పూర్తి ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వడంతో ప్రయివేట్ వాహనాల్లో రాకపోకలు సాగించే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. దీంతో సీట్లకోసం కుస్తీపట్టడం తప్పట్లేదు. ఆర్టీసీ అధికారులు స్పందించి నిజామాబాద్‌తో పాటు కామారెడ్డి, బోధన్, ఎల్లారెడ్డి, మద్నూర్ రూట్లలో అదనపు బస్ సర్వీసులను అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది.

మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌కు సన్మానం



వైస్ చైర్‌పర్సన్ వనితను సన్మానిస్తున్న సభ్యులు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ఉరుదొండ వనిత రవితో పాటు వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేశ్‌ను ఆదివారం దేవునిపల్లి కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కురుమ సంఘ భవనానికి రూ.5 లక్షలతో పాటు బీరప్ప ఆలయానికి షబ్బీర్‌అలీ సహకారంతో రెండు ఎకరాల స్థలాన్ని ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ వనిత రవి మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ సహకారంతో సంఘ భవనానికి నిధులతోపాటు, బీరప్ప ఆలయానికి రెండు ఎకరాల స్థలాన్ని ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగల్ల రాజేందర్, దొడ్లె రమేష్, దొడ్లె నరేష్, మర్కంటి స్వామి, నాగల్ల రాజయ్య, చెట్కూరి గంగారాజ్యం, గండాల రవి తదితరులున్నారు.

మిత్రుడి కుటుంబానికి సాయం



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రానికి చెందిన గొండ సురేందర్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన చిన్ననాటి మిత్రులు ఆ కుటుంబానికి రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేయాలనుకునేవారు అకౌంట్ నెంబర్‌కు 35272200090967, ఐఎంపీఎస్ కోడ్ సీఎన్ఆర్‌బీ001327, కెనరా బ్యాంక్ లేదా ఫోన్ పే 95420 85880కు ఆర్థికసాయం చేయవచ్చని మిత్రులు కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



రామారెడ్డి : రామారెడ్డి మండలం స్కూల్ తండా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాథోడ్ సేవ్య తండ్రి బాల్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ రాథోడ్ సేవ్య కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సేవ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి ఎంపీపీ దశరథ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.